## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.31.08.2021.**

# పదవీ విరమణ చేస్తున్న పోలీసు అధికారులకు ఆత్మీయ వీడ్కోలు

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకితభావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీ విరమణ చేస్తున్న ఏడుగురు పోలీసు అధికారులకు ది.31.08.2021వ తేదీన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు అభినందించడం జరిగింది.

**పదవీ విరమణ పొందిన వారి వివరాలు:**

| క్ర.సం. | పేరు | హోదా | విధులు నిర్వహణ |
|---|---|---|---|
| **(1)** | **శ్రీ ఎమ్.ఎస్.సి.బోస్** | **ఏ.డి.సి.పి.** | **క్రైమ్** |
| **(2)** | **శ్రీ బి.రాజారావు** | **ఏ.సి.పి.** | **సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్** |
| **(3)** | **శ్రీ ఎన్.నాంచారయ్య** | **ఎస్.ఐ.(నెం-6321)** | **పోలీస్ కంట్రోల్ రూమ్** |
| **(4)** | **శ్రీ కె.మురళి** | **ఏ.ఆర్.ఎస్.ఐ.(నెం-1127)** | **సి.ఏ.ఆర్** |
| **(5)** | **శ్రీ బి.రామమోహనరావు** | **ఏ.ఎస్.ఐ.(నెం-252)** | **ఎస్.ఎన్.పురం పోలీస్ స్టేషన్** |
| **(6)** | **శ్రీ ఎమ్.డి.సుజత్ అలీ** | **ఏ.ఎస్.ఐ.(నెం-1406)** | **2వ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్** |
| **(7)** | **శ్రీ ఎ.వెంకటేశ్వరరావు** | **ఏ.ఆర్.హెచ్.సి.(నెం-612)** | **సి.ఏ.ఆర్** |

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన వారిని పోలీస్ కమీషనర్ గారు పూలమాలలతో సన్మానించి, సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించినందుకు గాను వారిని అభినందించి వారికి పెన్షన్ బెనిఫిట్స్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి డి.మేరి ప్రశాంతి, వెస్ట్ ఇన్‌ఛార్జి డి.సి.పి. శ్రీ బాబురావు, ఈస్ట్ ఏ.డి.సి.పి. శ్రీ ఎమ్.రామకృష్ణం రాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌ఛార్జి ఏ.డి.సి.పి. శ్రీ సి.హెచ్.లక్ష్మీపతి, స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి. శ్రీ సి.హెచ్.రవికాంత్, హెడ్‌క్వార్టర్ ఏ.సి.పి. శ్రీ చెంచి రెడ్డి, ఎ.ఓ. శ్రీ టి.రంగారావు విజయవాడ పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ యమ్.సోమయ్య మరియు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --